పిల్లల గ్రంథములు. 7వ కుసుమము.

సంవత్సర చందా 0-4-0

సెప్టెంబరు, అక్టోబరు 1932.

శ్రీకృష్ణజననము.

(లేక గోకులాష్టమి.)



గ్రంథకర్త

దూసి కామయ్యభుక్త.

విడిప్రతి 0-0-9

శ్రీకాకుళం

శ్రీ గాయత్రీ ముద్రణాలయమందు

ముద్రింపఁబడియె.



శ్రీకృష్ణజననము

లేక

గోకులాష్టమి.

మధురానగరంలో పెండ్లివాయిద్యములు ఘ
ఘ్మున వాగుచున్నవి. గుఱ్ఱపుస్వారులు బారులు
కట్టి టకటకమని గుఱ్ఱాలను నడుపుచున్నారు. ర
థం బాగుగ శృంగారించిరి. పసందైన పందెపు
గుఱ్ఱములను పూన్చిరి. క్రొత్తగా పెండ్లిచేసుకొని
దేవకీ వసుదేవులు తేరున కూర్చుండిరి.

అపుడు కంసుడు కటారిపట్టుకొని హాయులు
గా బయలుదేరెను. కంసుడే సారథియై గుఱ్ఱాలను
పగ్గములుపట్టి నడుపుచున్నాడు. చెల్లెలు దేవకి
మెచ్చుకొనవలెనని హోదా చలాయించుచున్నా
డు. బావగారగు వసుదేవునితో బడాయిమాట
లాడుచున్నాడు. ఉత్సవంతో ఊరేగింపుచేయుచు
వసుదేవునింటికి వెళ్ళుచున్నారు. ఊరిలోనివారం

దరూ ఉత్సవంచూచుటకు వచ్చుచున్నారు. కం
సుడు మంచి సరదాగలిగి ఉన్నాడు. అంతలో ఉ
త్సవం కొంతదూరము నడచినది. అపుడు లింగ
ము గట్టిగనే పిడుగుపడినటుల ఆకాశవాణి పలికిన
ది. ఏమని? కంసా! ఎందుకీసంతోషం! నీచెల్లెలని
మిదవకాన్పున గలిగినబాలుడు మేనమామగండ
మునబుట్టి నీప్రాణాలు పుచ్చుకొనునుసుమా!

ఆమాటలు వినగనే కంసుని గుండెలో రాయి
పడినది. ఏమీ ఆలోచన అందిందికాదు. నన్ను
చంపువాడు నాచెల్లెగర్భమున పుట్టునా? అట్లయి
న యీచెల్లెలినే కడదేర్చిన నాకు భయములేదు
కాదా అనుకొనెను. అపుడు చెల్లెలిమీద కోపం
తెచ్చుకొనెను. 'ఛీ! పిశాచీ! నీవలన నాకు ము
ప్పగలుగుచున్నది. నిన్ను కడదేర్చిన నాకు గండ
ములేదు' అని కంసుడు రథమాపి చెల్లెలిని కొప్పు
పట్టి రథమునుండి దిగువకీడ్చెను.

తళతళలాడు తనకత్తినిపట్టి యిదిగో నీకంఠ

ము తెగవేయుచున్నానని కత్తిని పైకెత్తెను. కంసుడు రాక్షసుడు. బలమైనవాడు. దుర్మార్గుడు. వాని కోరమీసాలు, చింతనిప్పువంటి కన్నులు చూచిన భయపడనివా రుండరు. మధురానగరమునకు రాజైన ఉగ్రసేనునికొడుకు. వానిదగ్గర కెవ్వరు వెళ్ళలేక అందరు ఆశ్చర్యపడి చూచుచున్నారు. పాపమా దేవకీదేవి గజగజలాడుచు కంసునికి దండముపెట్టి అన్నా! నన్ను చంపకురా! నీచెల్లెలినికానా? కోపం కూడదురా అని బతిమాలినది. అప్పటికినీ ఆగక మొఖం జేవురించుకొని పండ్లు పటపటకొరుకుచూ యెత్తినకత్తిని దించనని తటాలున నరకబోయెను. అపుడు దేవకీ వానికాళ్ళమీదపడి క్షమించురాఅనెను. చూచినవాళ్ళందరు ఎంతఘోరము! ఎంతఘోరమనుకున్నారు.

అంతలో వసుదేవుడు దడాలున రథముదిగివచ్చి ఆగుమాగుమని కంసునిచేయి పట్టుకొనకున్న దేవకి కంఠము తెగిపోవలసినదే. అపుడు వసుదేవుడు

కంసునిచూచి 'బావా! ఇదేటిధర్మము? ఆడుదాన ని చెల్లెలిని చంపవచ్చునా? ఈమెబిడ్డను నీకు శత్రువైన యాబిడ్డను చంపుటధర్మము. ఈమెబిడ్డలనెల్ల నీకిచ్చెదనని నేను పూచీపడుచున్నాను. నామాటనమ్మి యీమెను రక్షింపు'మని శాంతింపచేసెను.

అప్పటికి కంసుని కోపము కొంచెము చల్లారినది. అపుడు ప్రజలంతా బ్రతుకు జీవుడాయనుకొనిరి. కాని కంసునికి అనుమానంతీరక దేవకీవసుదేవులను జైలులోపెట్టి రాక్షసులను చుట్టును ఫారాడించెను. పాపమా దేవకీవసుదేవులు పంజరములో పిట్టలవలె చెరసాలలో ఉన్నారు. చీకటిగదులలో దుర్గంధమునడుమ భార్యాభర్తలున్నారు. వారు వివేకము గలవారుగనుక యిదియు ఒక మంచికే వచ్చినదనుకొని విచారంలేక సుఖంగా అచ్చటనే సంసారసుఖ మనుభవించిరి. అపుడు దైవయోగమున సంతానము కలిగినది. అపు

డే వసుదేవుడు తనమాట తప్పక కంసునికి కబు
రంపి ఆబిడ్డను నీయిష్టంవచ్చినట్లు చేయుమనెను.
అంతలో కంసుడువచ్చి బిడ్డను రాతిపై గొట్టి కాజే
సెను. ఇట్లారురిబిడ్డలను హత్యచేసెను. ఆసంగతి
విని ప్రజలెల్ల యీతడెంత పాపాత్ముడనుకొనిరి.

కంసుని దుర్మార్గమునకు హద్దులేకయుండెను.
తండ్రిని చెరసాలయందుంచి తానే రాజయ్యెను.
రాక్షసులను పురిగొలిపి మునీశ్వరుల తపస్సు భం
గము చేయుచుండెను. యజ్ఞయాగాదులను జేసి
నవారిని పట్టి హింసించుచుండెను. అపుడు దేవత
లు ఋషులునుకలసి విష్ణుమూర్తిని ప్రార్థించిరి.

ఓ! దీనబాంధవా! ఆపదోద్ధారక! సర్వేశ్వరా!
సర్వాంతర్యామి! పురాణపురుష! పురుషోత్తమా!
నాడు రావణాసురుని సంహరించుటకు రామావ
తారమెత్తినటుల యీకంసాదులను సంహరించుట
కు నీ వవతారమెత్తకున్న లోకమంతయు దుఃఖ
ములో మునిగిపోవును. ధర్మమంతయు చెడిపోవు

ను. నీవుతప్ప మమ్ములను రక్షించువారులేరు.

ఆప్రార్థనవిని విష్ణుమూర్తి కృష్ణావతారమెత్తి యీరాక్షసులను సంహరించెదనని చెప్పి దేవతలను యాదవులై పుట్టుమని, ఋషులను గోపికలుకమ్మని ఆజ్ఞాపించెను. శేషునిబిలచి దేవకీగర్భంబున జనించుమనెను.

అపుడు శేషుడు దేవకీగర్భములో ప్రవేశించి పెరుగుచుండగా కంసుడు రాక్షసులను బహుజాగ్రితని తీవ్రముగా ఆజ్ఞాపించుచున్నాడు. అదివిని కృష్ణుడు యోగమాయను బిలచి దేవకీగర్భములోని శిశువును రోహిణిగర్భములో వేయుమనెను, యోగమాయ అట్లేచేసెను. అతడే బలరాముడు అపుడు దేవకి యేడవగర్భము మాయమాయెనని భటులు కంసునికి చెప్పిరి. కంసుడు సంతోషించి యెనిమిదవగర్భమున బుట్టినవాడే మనకు ముఖ్యశత్రువుగాన వాని నతిజాగ్రితతో గాపాడుమనెను.

వర్షాకాలంలో శ్రావణబహుళ అష్టమీ బుధ

వారమేనాడు ఉరుములు మెఱుములతో పెద్దవాన కురియుచుండగా అర్ధరాత్రిమున రోహిణీనక్షత్రి మున దేవకీదేవికి యెనిమిదవసంతానము కలిగినది. అపుడుపుట్టినవా రెవరు? ఆవిష్ణుమూర్తి-యే. అత డేలాగు ప్రకాశించుచున్నాడు? బాలసూర్యునివలె ప్రకాశించుచున్నాడు. ఆబిడ్డను చూచేసరికి దేవకీ వసుదేవులకు కన్నులు మిరుమిట్లుగొన్నవి. ఆచ క్కదనము, ఆ శాంతము, ఆ ధైర్యము, వర్ణించ డముకు తరముగాదు. అపుడు కావలివారందరు ను గుఱ్ఱుపెట్టి నిద్రపోవుచున్నారు. ఆ పురిటిపాపే వసుదేవునితో తన్నుతీసుకొనిపోయి వ్రేపల్లెలో నందునియింట నుంచుమని ఆదేవకి కడుపునబుట్టిన ఆడుబిడ్డను తెచ్చుకొమ్మని ఉపాయం చెప్పెను. ఆచెరసాల తలుపులు వాటంతటవియే విడిపోయె ను. అపుడా వసుదేవుడు విష్ణుమూర్తి చెప్పిన మాటచొప్పున చేసెను. అంతవరకు కారాగృహ మునందలి కావలివారలకు మెలకువ రాలేదు. ఆ

సంగతి నందయశోదలకును తెలియదు.

ఆబిడ్డ యేడ్పుటవిని కారాగృహమునందలి కావలివారుపోయి కంసునితో దేవకి కన్నదియని చెప్పిరి. కంసుడు నిద్రలో త్రుళ్ళిపడిలేచి దడాలున కత్తిదీసి పరుగుపరుగున వచ్చి పురిటింట ప్రవేశించి బిడ్డను వెలికితేబోయెను. అపుడు దేవకి అడ్డుకొని 'అన్నా! ఆడుదిరా' మగశిశువుగాదు. దీనిని రక్షించురాయని యక్కున జేర్చుకొనెను. కఠినాత్ముడా బిడ్డను నేలపై బడవైచెను. ఆబిడ్డ నేలపై బడక ఆకాశమున కెగిరి 'ఓరీ! కంసా! నన్ను చంపవచ్చితివా? నిన్ను చంపెడువాడు వేరొకచోట నున్నాడులే' అని అంతర్ధానమయ్యెను. అదే యోగమాయ.

అప్పుడు కంసుడు ఆకాశవాణిమాటలు విని చెల్లెలిబిడ్డలను చంపితిగదాయని పశ్చాత్తాపపడెను.

దేవకీవసుదేవులను చెరవిడిపించి క్షమాపణకోరెను. తండ్రియగు ఉగ్రసేనునిసైతము చెరనుండి విడిపించెను.

అక్కడ వ్రేపల్లెలో దేవకికిం పుత్రుండు కలిగె నని నందుఁడువిని బ్రాహ్మణులను రప్పించి అనేక దానధర్మములు చేసెను.

గొల్లలందరును నందునియింటి కనేకకడవలతో పాలు పెరుగు తెచ్చియిచ్చి పాలతోను పెరుగుతోను వసంతములాడిరి. అదే కృష్ణాష్టమి ఉత్సవము. ఆఊరిలోని గొల్లయిల్లాండ్రందఱును దేవకి బిడ్డనుచూచి చక్కనివాడమ్మ, సరసిజాక్షుడమ్మ, ముద్దులమూటమ్మ, నగుమోము గలవాడమ్మ, నవమోహనాంగుడమ్మ అని బిడ్డను ముద్దాడి స్నానాది సకల విధోపచారములు గావించి తొట్లెలో నుంచి జోలపాటలు పాడిరి.

[illegible] జోజో [illegible]

జోజో శృంగార[illegible], జోజో కృష్ణ
జోజో పల్లవకరపద
జోజో పూర్ణేందువదన జోజో కృష్ణా!"

(భాగవతము.)

అనంతరము నందుని పురోహితుఁడగు గర్గ మహామునిని రావించి రోహిణీపుత్రునకు బలరాముఁడనియు, దేవకీపుత్రునకు కృష్ణుఁడనియు నామకరణమహోత్సవాదిగాఁగల ఉత్సవము జరిగెను. వచ్చిన బ్రాహ్మణులెల్లరును వేదోక్తవిధానంబుల [illegible] నకు దీర్ఘాయురస్తు అని దీవించిరి.

ఈరీతి [illegible] కృష్ణునకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible].